

మోడల్ స్కూల్‌లో కాన్షియస్‌నెస్ క్లబ్ ఏర్పాటు

భగత్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం ఎలగందుల మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మత్తు పదార్థాలపై బుధవారం అవగాహన కల్పించారు. అనంతరం కాన్షియస్‌నెస్ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్‌ఐ విజయభాస్కర్ మాట్లాడుతూ మత్తుపదార్థాల బారిన పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, లెక్చరర్లు, ఎక్సైజ్ సిబ్బంది శ్రీలత, స్వప్న పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ దృష్టి



- వ్యూహకర్త సునీల్ బృందంతో సర్వే
- నరేందర్‌రెడ్డి, హరికృష్ణ పేర్లు సిఫారసు
- అధిష్ఠానం నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. ఈ స్థానం నుంచి పోటీ చేయడానికి పలువురు ఆసక్తి చూపిస్తున్నారు. ఆశావహులు కొద్ది నెలలుగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పనిలో పనిగా తమకు మద్దతు ప్రకటించాలని పలువురిని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పోటాపోటీ పరిస్థితిని నివారించి త్వరగా అభ్యర్థిని ప్రకటిస్తే సానుకూల ఫలితాలు వస్తాయని భావించిన కాంగ్రెస్ అధిష్ఠానం పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలును రంగంలోకి దింపిందని సమాచారం.

● నాలుగు జిల్లాల్లో అభిప్రాయ సేకరణ

సునీల్ కనుగోలు బృందం కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లో పర్యటించి ఆశావహులుగా ఉన్న వారిపై పట్టభద్రుల్లో అభిప్రాయ సేకరణ చేసినట్లు చెబుతున్నారు. ఈ బృందం నలుగురు ఆశావహులను పరిగణలోకి తీసుకొని సర్వే నిర్వహించి అందులో ఇద్దరి పేర్లను అధిష్ఠానానికి సిఫారసు చేసినట్లు తెలిసింది. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి, ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణగౌడ్, నిజామాబాద్ జిల్లాకు చెందిన నర్సారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కేకే మహేందర్‌రెడ్డి అభ్యర్థిత్వంపై సర్వే నిర్వహించి అభిప్రాయాలను తెలుసుకున్నారని సమాచారం. వీరిలో మెజార్టీ పట్టభద్రులు నరేందర్‌రెడ్డి, ప్రసన్న హరికృష్ణగౌడ్ వైపు మొగ్గు చూపినట్లు తెలిసింది. క్షేత్రస్థాయిలో వీరిద్దరే ఓటర్ల నమోదులోనూ కీలకంగా వ్యవహరించి పెద్ద ఎత్తున ఓటర్ల నమోదు చేయించారు.

● పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని..

బీజేపీ, బీఆర్‌ఎస్‌నుంచి ఈసారి ఈ ఎన్నికల్లో గట్టి పోటీ ఎదురయ్యే అవకాశాలున్నాయని భావిస్తున్న కాంగ్రెస్ అధిష్ఠానం అభ్యర్థి ఎంపికలోనూ ఆచీతూచి వ్యవహరిస్తున్నది. పట్టభద్రుల ఎమ్మెల్సీ కావడంతో విద్యావంతులను రంగంలోకి దింపాలని అనుకుంటోంది. ఈ ఎన్నికల్లో పట్టభద్రులే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కీలకంగా నున్న నేపథ్యంలో ఆయా వర్గాల్లో ఎవరిపై మొగ్గు ఉన్నది అన్న విషయంలోనూ సర్వే నిర్వహించినట్లు తెలిసింది. ఇటీవల ఉద్యోగ నియామకాల అంశం ప్రధానంగా తెరపైకి వస్తున్నది. దీంతో పట్టభద్రుల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు తెలుసుకోవడంతోపాటు వాటి పరిష్కారమార్గాలు ఏమున్నాయి.. పట్టభద్రులు ఆ విషయంలో ఏ మనుకుంటున్నారు...

మిగతా 8వ పేజీలో...

● ఓటర్లలో అధికులు ఉమ్మడి జిల్లాకు చెందిన వారే..

గడువు ముగిసే సరికి 3,58,419 మంది ఓటు హక్కు కోసం దరఖా స్తు చేసుకోగా కరీంనగర్ జిల్లాకు చెందిన దరఖాస్తులు 76,764 ఉండ డం, మొత్తం దరఖాస్తుల్లో 1,63,024 ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వారే ఉన్నారు. ఈ జిల్లాకు చెందిన వారినే అభ్యర్థిగా నిలిపితే గెలిచే అవకాశముంటుందని సునీల్ కనుగోలు బృందం సూచించినట్లు తెలి సింది. ప్రస్తుతం పట్టభద్రుల స్థానానికి టి జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నా రు. ఆయన కరీంనగర్ జిల్లాకు చెందిన వారే కావడం గమనార్హం. సిట్టింగ్ స్థానాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ తిరిగి కైవసం చేసుకోవాలని కాంగ్రె స్ భావిస్తూ అభ్యర్థి ఎంపిక విషయంలో పొరపాట్లు జరుగకుండా చూసేందుకే సర్వేను నిర్వహించిందని సమాచారం. బీఆర్‌ఎస్ నుంచి కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, బీజేపీ నుంచి రఘునా థ్‌రావు పోటీలో ఉండడం ఖాయమని, దాదాపు వారి పేర్లు ఖరారైన ట్లే నని ప్రచారం జరుగుతోంది. అధికారికంగా ఆయా పార్టీలు ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. ఆశావహులు కూడా ఆ పార్టీల్లో ఎక్కువగానే ఉన్నారు.

జోరు పెంచిన సీసీఐ

1,200 క్వింటాళ్ల పత్తి కొనుగోలు



పత్తిలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

జమ్మికుంట, నవంబర్ 13 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) జోరు పెంచింది. బుధవారం 1,200 క్వింటాళ్ల పత్తి కొన్నది. అక్టోబరు 23న స్థానిక మార్కెట్ యార్డులో జేడీఎం శ్రీనివాస్ సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. 20 రోజుల వ్యవధిలో 300 క్వింటాళ్ల పత్తి మాత్రమే సీసీఐ కొన్నది. బుధవారం మార్కెట్ యార్డుకు 230 మంది రైతులు 2,335 క్వింటాళ్ల విడి పత్తి విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం ద్వారా గరిష్ఠ ధర 6,950, కనిష్ఠ ధర 6,400 రూపాయలు చెల్లించి 1,135 క్వింటాళ్ల పత్తిని కొనుగోళ్లు చేపట్టారు. 1,200 క్వింటాళ్ల పత్తిని మద్దతు ధర ప్రకారం సీసీఐ కొన్నది. సీసీఐ సెంటర్ ఇన్‌చార్జి తేమ ఎక్కువగా ఉందని కొనడం లేదని పలువురు రైతులు మార్కెట్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం సీసీఐ అధికారులను వెంటపెట్టుకుని ప్రతి వాహనంలోని పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. యార్డుకు వచ్చిన 60 శాతం మేర పత్తిలో 8 శాతం నుంచి 12 శాతంలోపు మాత్రమే తేమ ఉంది. పత్తిలో తేమ శాతం తగ్గిందని, ఇకపై సీసీఐ కొనుగోళ్లు వేగవంతమవుతాయని మార్కెట్ కార్యదర్శి తెలిపారు.

'పీఎం సూర్యఘర్'తో సౌర వెలుగులు

- తగ్గనున్న విద్యుత్ చార్జీల భారం
- సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు రూ. 78 వేల వరకు సబ్సిడీ
- సౌరవిద్యుత్‌కు పెరుగుతున్న ఆదరణ



ఇళ్లపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్స్

ప్రజలకు సౌర విద్యుత్‌ను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'పీఎం సూర్యఘర్ యోజన'ను ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద 78 వేల రూపాయల వరకు సబ్సిడీ అందిస్తోంది. సోలార్ ప్యానళ్ల ద్వారా ఉత్పత్తయ్యే విద్యుత్ నుంచి గృహావసరాలకు వినియోగించవచ్చు. అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను యూనిట్‌కు ఐదు రూపాయల డిస్కమ్ కొనుగోలు చేస్తుంది. సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు అందజేస్తోంది. దీంతో ప్రజలు ఈ పథకంపై ఆసక్తి చూపుతున్నారు.

-ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్

7

డీఈవోను సస్పెండ్ చేసి విచారణ జరపాలి

- కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయ సంఘాల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

గణేశ్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): డీఈవో సీహెచ్‌వీఎస్ జనార్దన్‌రావు ను సస్పెండ్ చేసి, ఆయనపై రాష్ట్రస్థాయి అధికారితో విచా రణ జరిపించాలని డీటీఎఫ్, టీపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. డీఈవో వైఖరికి నిరసనగా ఆ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి మాట్లాడుతూ 317 జీవో అమలు, బదిలీలు, పదో న్నతుల సందర్భంలో డీఈవో అవకతవకలకు పాల్పడి ఉపాధ్యాయులకు నష్టం కలిగించారన్నారు. పాఠశాలల పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను వేధిస్తున్నారని ఆరోపించారు. చిన్న విషయాలకే మెమోలు, షోకాజ్ నోటీసులు ఇచ్చి సస్పెండ్ చేస్తున్నారని విమర్శించారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి డీఈవోపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు మాట్లాడుతూ డీఈవో వైఖరితో ఉపాధ్యా యులు వేదనకు గురవుతున్నారన్నారు. డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎంఈవోల కమిటీ నిర్ణయాల ప్రకారం ఏడుగురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారన్నారు. కార్యక్రమానికి డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జంకె రామచంద్రారెడ్డి, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అటుకుల శ్రీనివాస్‌రెడ్డి, పలకల ఈశ్వర్‌రెడ్డి, బి సదానందం, డి ఏసురెడ్డి, ఎం రఘుశంకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, కె రాజమౌళి, ఎ దామోదర్, సీహెచ్ రామ్మోహన్, సముద్రాల అంజయ్య, ఎ శ్రీనివాస్, ఎం రాంకిషన్‌రావు, ఎ సంతోష్‌రెడ్డి, శ్రీహరి, ఎ రాంరెడ్డి, ఎ నరేందర్ పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలి

కరీంనగర్ టౌన్, నవంబరు 13 (ఆంధ్ర జ్యోతి): సహకార సంఘాల అభ్యున్నతికి కృషిచే యాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్ట రేట్‌లో అఖిల భారత సహకార వారోత్సవాలను ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామాను జాచార్యులు, సహకారశాఖ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ జలాలోద్దీన్ అక్బర్, ఎస్ ప్రీత్‌పాల్ సింగ్, కార్యదర్శి సల్వాజి తిరుమలరావు, ఆఫీస్ సిబ్బంది ఇ మంజుల, అసిస్టెంట్ రిజిస్టర్ పి సువర్ణ పాల్గొన్నారు.

16న జిల్లాలో టీపీసీసీ అధ్యక్షుడి పర్యటన

కరీంనగర్ అర్బన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఈ నెల 16న జిల్లాలో పర్యటించనున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షుడు మానకొం డూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణలు ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్‌లోని ఇందిరాగార్డెన్‌లో కరీంన గర్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅ తిథిగా హాజరవుతారన్నారు. సమావే శంలో సమగ్ర కుటుంబ సర్వే, పార్టీ సమన్వయం, స్థానిక సంస్థల ఎన్నిక లపై వ్యూహరచన, ఇతర అంశాలపై చర్చిస్తారని తెలిపారు. సమావేశానికి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

గౌరీశంకరాలయంలో తులసీ కల్యాణం

కరీంనగర్ కల్చరల్, నవంబర్ 13 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాస ద్వాదశి సంద ర్భంగా పాతబజార్ గౌరీశంకరాల యంలో బుధవారం అర్చకులు పురాణం మహేశ్వర శర్మ, పురాణం శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో తులసీ దామోదర కల్యా ణాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో ఆలయ వ్యవస్థాపక వంశపా రంపర్య ధర్మకర్త ప్రొద్దుటూరి శ్రీనివాస్, గౌరీశంకర పరివార సభ్యులు పాల్గొన్నారు.

గ్రేటర్ దిశగా కరీంనగర్ అడుగులు

- 2041 అవసరాలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్
- మూడు మున్సిపాలిటీలు, 147 గ్రామాల విలీనం
- 'సుడా' చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



సుడా మాస్టర్ ప్లాన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ నలుదిశలా వేగంగా విస్తరిస్తూ గ్రేటర్ దిశగా అడుగులు వేస్తోందని శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. 2041 వరకు పెరిగే జనాభాకు అవసరాలకు అనుగుణంగా కొత్తగా రూపొందిస్తున్న మాస్టర్‌ప్లాన్‌పై స్టేక్ హోల్డర్స్ సమావేశాన్ని సుడా కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు సుడా పరిధిలో కరీంనగర్ కార్పొరేషన్, కొత్తపల్లి మున్సిపాలిటీలు మాత్రమే ఉన్నాయన్నారు. కొత్తగా హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీలు, 147 గ్రామాలు వస్తాయని తెలిపారు. దీనిపై త్వరలోనే సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీకి చెందిన డీడీఎఫ్ కన్సల్టెన్సీ రూపొందించిన 2041 మాస్టర్ ప్లాన్‌పై ప్రజెంటేషన్ ఇచ్చారు. కలెక్టర్ పమేలా సత్పతి, రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రియల్ జోన్ల విభజన, నేషనల్ హైవే, జాతీయ రహదారి తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి, సీపీవో కోటేశ్వర్‌రావు, డీటీసీపీవో అంజనేయులు పాల్గొన్నారు.

న్యుమోనియాను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకం

సుభాష్‌నగర్, నవంబరు 13(ఆంధ్ర జ్యో తి): న్యుమోనియాను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాం తకంగా మారుతుందని జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సాజిద అతహరి అ న్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోని డీఈఐసీ సెంటర్‌లో వరల్డ్ న్యుమోనియా డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యుమో నియా ఎవరికైనా సోకవచ్చన్నారు. చిన్న పిల్లలు, 60 ఏళ్ల దాటిన వృద్ధులకు ఎక్కువ ప్రమాదం ఉంటుందన్నారు. న్యుమోనియా ఒకరి నుంచి మరొకరికి సోకుతుందని, నిర్లక్ష్యం చేయవద్దన్నారు. వ్యాధికి గురైన వారిలో దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, రక్తంతో కూడిన కఫం, చలిజ్వరం, ఛాతి భాగంలో నొప్పి, తలనొప్పి, ఆక్సిజన్ స్థాయిలో హెచ్చుతగ్గులు, వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలతిపారు. తొలిదశలో ఉన్నపుడు గుర్తిస్తే సరైన చికిత్స అందించడానికి అవకాశం ఉంటుందన్నారు.

కులగణనలో బీసీలందరూ పాల్గొనాలి

- అగ్రకులాల కుట్రను తిప్పికొట్టాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

గణేశ్‌నగర్, ఆంధ్రజ్యోతి

6

యూనివర్సిటీ మైదానంలో సింథటిక్ ట్రాక్

- శాతవాహన వీసీ ఉమేష్ కుమార్
- ఎస్‌యూ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

కరీంనగర్ స్పోర్ట్స్, ఆంధ్రజ్యోతి

7

యాసంగిలో మొక్కజొన్న..

మద్దతు ధర కంటే ఎక్కువ లభిస్తుండడంతో ఆసక్తి చూపుతున్న రైతులు

హుజూరాబాద్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): యాసంగిలో అన్నదాతలు మొక్కజొన్న సాగుపై ఆసక్తి చూపెడుతున్నారు. ఈ వర్షాకాలంలో సెప్టెంబరు నెలలో భారీ వర్షాలు కురిశాయి. దీంతో చెరువులు నిండాయి. యాసంగిలో నీళ్ల సరిపోవనే ఉద్దేశంతో వరి కోతల తర్వాతనే రైతులు మొక్కజొన్న సాగును చేస్తున్నారు.



హుజూరాబాద్ మండలం కాట్రపల్లిలో వేసిన మొక్కజొన్న



సైదాపూర్ మండలం అమ్మనగుర్తిలో విత్తనాలు వేస్తున్న మహిళా రైతులు

ధాన్యానికి మద్దతు ధర ఎక్కువగా ఉండడంతో చాలా మంది రైతులు మొక్కజొన్న వైపు మొగ్గు చూపుతున్నారు. యాసంగిలో సాగునీరు సరిపోవనే ఉద్దేశంతో చలికాలంలోనే మొక్కజొన్న దిగుబడి వస్తుందని రైతులు ఆసక్తి చూపుతున్నారు. మెట్టప్రాంత రైతులైన సైదాపూర్, హుజూరాబాద్, శంకరపట్నం, వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట మండలాలతోపాటు ఎస్సారెస్పీ ఆయకట్టు కింద రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నారు. దీనికి గల కారణం ప్రభుత్వ మద్దతు ధర 2,225 రూపాయలు ఉంది. నెల రోజులుగా క్వింటాల్ మొక్కజొన్నకు 2,450 రూపాయలు ధర పలకడంతో రైతులు మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరిగింది. గతం యాసంగిలోకంటే ఈసారి సుమారు ఐదు వేల ఎకరాలకు పైగానే మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరిగినట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు. వరి సాగు చేస్తే వ్యవసాయ కూలీలకు ఖర్చు ఎక్కువగా అవుతోంది. మొక్కజొన్న సాగు చేస్తే పెట్టుబడులు తక్కువ కావడంతోపాటు దిగుబడి ఎక్కువగా వస్తుండడంతో రైతులు పంటలు వేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో మొక్కజొన్నకు డిమాండ్ ఉండడంతో రైతులు సాగు చేస్తున్నారు. పట్టణాల్లో కాల్చిన కంకులకు ఎక్కువగా డిమాండ్ ఉంది.

క్రైం కార్నర్

దుబాయిలో అంబారిపేట మహిళ మృతి


సుప్రియ (ఫైల్)

కథలాపూర్/గల్ఫ్ ప్రతినిధి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంబారిపేటకు చెందిన ఎన్నమనేని సుప్రియ (35) అనే వివాహిత దుబాయిలో మృతి చెందింది. కుటుంబ సభ్యులు, బంధువుల కథనం ప్రకారం... సుప్రియకు రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లికి చెందిన శ్రీనివాసరావుతో 14 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లైన కొన్నేళ్లకే దుబాయికి వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. గత సోమవారం కొడుకు, కూతురును పాఠశాలకు పంపించగా భర్త శ్రీనివాసరావు ఎప్పటి మాదిరిగానే విధులకు వెళ్లాడు. సాయంత్రం వారు ఇంటికి వచ్చే సరికి సుప్రియ మృతి చెంది ఉంది. ఆమె మృతికి గల కారణాలు తెలియలేదు. సుప్రియ మృతదేహం స్వగ్రామం చేరుకోడానికి మరో రెండు రోజులు పట్టే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు.

రైలు కింద పడి చింతలూరువాసి మృతి


శ్రీకర్(ఫైల్)

రాయికల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతలూరు గ్రామానికి చెందిన ముద్దం శ్రీకర్ ఆంధ్రప్రదేశ్‌లోని గూడూరు రైల్వేస్టేషన్‌లో బుధవారం రైలు ఎక్కుతూ రైలు కింద పడి మరణించాడు. చింతలూరు గ్రామానికి చెందిన శ్రీకర్ ఈ నెల 8న కుటుంబ సభ్యులతో కలిసి తిరు పతి దైవదర్శనానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ప్రమాదవశాత్తు గూడూరు రైల్వే స్టేషన్‌లో రైలు ఎక్కుతూ కింద పడి మర ణించాడు. విషయం తెలిసిన గ్రామ నాయ కులు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌తో మాట్లాడి మృతదేహాన్ని త్వరి తగతిన తెలంగాణకు పంపాలని కోరా రు. అలాగే కలెక్టర్ సత్యప్రసాద్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వం పక్షాన అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి

కోరుట్ల, నవం బరు 13 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల పట్టణంలోని ప్రకా శం రోడ్డుకు చెం ది న ఉదయశ్రీ (20) అనే బీ ఫార్మసీ విద్యార్థిని బుధవారం వరంగల్ జిల్లా కేం ద్రంలోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ మృతి చెందాడు. ఉదయశ్రీ వరంగ ల్ ఓ ప్రైవేట్ కళాశాలలో బీ ఫార్మసీ చదువుతోంది. కుటుంబ సభ్యులతో కలిసి ఆదివా రం తిరుపతి వెళ్లేందుకు వరంగల్ రైల్వే స్టేషన్‌కు వెళ్లారు. రైలు ఎక్కుతున్న క్రమం లో ఉదయశ్రీ ప్రమాదవశాత్తు ప్లాట్ పారం నుంచి కింద పట్టాలపై పడిపోయింది. గమనించిన రైల్వే సిబ్బంది తీవ్రగాయాలు పాలైన ఉదయశ్రీని వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తుం డగా బుధవారం ఉదయం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఒక్కగానొక్క కూతురు మృత్యువాత పడడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

జగిత్యాలలో చోరీ

జగిత్యాల క్రైం, నవంబరు 13 (ఆంధ్ర జ్యోతి) : జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో చోరీ జరిగింది. పట్టణంలోని హౌసింగ్ బోర్డుకు చెందిన కం దుకూరి రాఘవయ్య అనే రిటైర్డు ఎంఈవో పాత బస్టాండ్ ప్రాంతంలో ఉన్న బ్యాంకులో తన అవసరం నిమిత్తం లక్ష రూపాయలు విత్ డ్రా చేశాడు. అనంతరం కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఉన్న మీ సేవలో లైఫ్ సర్టిఫికెట్ కోసం వెళ్లాడు. ఈ క్రమంలో తన ద్విచక్ర వాహనం దగ్గరికి గుర్తు తెలియని వ్యక్తి ద్వి చక్ర వాహనంపై వచ్చి రాఘవయ్యతో మాట మాట కలిపి జేబులోంచి డబ్బులు కింద పడిపోయాయని నమ్మించాడు. రాఘవయ్య కిందికి వంగి చూసే లోపే తన ద్విచక్ర వాహనం ముందు ఉన్న లక్ష రుపాయల నగదు బ్యాగును అప హరించుకవెళ్లాడు. తేరుకున్న బాధితుడు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

కరీంనగర్ క్రైం, నవంబరు 13 (ఆంధ్ర జ్యోతి): కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల జిల్లా భీమనూర్ గ్రామానికి చెందిన మావినేని రమేష్ (45) అనే వ్యక్తి బుధవారం ఉదయం మృతి చెందాడు. కరీంనగర్ రెండో రాజా హెడ్‌కానిస్టేబుల్ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 8న ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడన్నారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని తెలిపారు. రమేష్ వివరాలు తెలపలేదని పేర్కొన్నారు. మృతదేహాన్ని మార్చురీలో భద్ర పరిచామన్నారు.

దక్షిణాది కొంగు బంగారం


తెలంగాణ ఎస్‌టీపీపీ స్టేజ్ 1 ప్రాజెక్టు

పెద్దపల్లి జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ అవసరాలను తీరుస్తోంది. నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తితో పాటు నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తూ దక్షిణాది కొంగుబంగారంగా గుర్తింపు పొందింది. సామాజిక బాధ్యతలో భాగంగా ఏటా లక్షలాది రూపాయల ఖర్చుతో ఆయా గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులను కైవసం చేసుకున్న ఈ 'వెలుగుల దివ్వె' 46 వసంతాలు పూర్తి చేసుకుని గురువారం 47వ వసంతంలోకి అడుగుపెడుతోంది.

నేడు రామగుండం ఎన్టీపీసీ వ్యవస్థాపక దినోత్సవం

వెలుగుల దివ్వెకు 47 వసంతాలు

400 మెగావాట్ల తెలంగాణ ఎస్టీపీపీ..

రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టు పక్కనే 4000 మెగావాట్ల తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు స్టేజ్ 1 కింది నిర్మించిన 800 మెగావాట్ల 2 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. రెండో దశలో మరో 2400 మెగావాట్ల(800 మెగావాట్ల 3 యూనిట్లు) ప్రాజెక్టును నెలకొల్పనున్నారు. స్టేజ్ 2కు సంబం ధించి ఈనెల 29న ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహి స్తున్నారు. ఇటీవలే స్టేజ్ 2కు 29,344.85 కోట్ల రూపాయల వ్యయాన్ని ఎన్టీపీసీ బోర్డు పెట్టుబడిగా ఖరారు చేసింది. ఎల్‌అండ్‌టీ సంస్థకు నిర్మాణ కాంట్రా క్టు దక్కినట్లు సమాచారం. 4000 మెగావాట్ల ప్రాజెక్టు పూర్తయితే దేశంలోనే ఒకే ప్రాంతం నుంచి అత్యధిక విద్యుత్ ఉత్పత్తి(6600 మెగావాట్లు) చేస్తున్న ప్రాజెక్టుగా రామగుండం ఎన్టీపీసీ గుర్తింపు సాధించనున్నది.

జ్యోతినగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : దక్షిణాదిలో అతి పెద్ద సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం రామగుండం ఎన్టీపీసీ.. నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి చేస్తూ.. నిర్దేశిత లక్ష్యాలను అధిగమిస్తూ.. ముందుకు సాగుతోంది.. ఉత్పత్తితో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. 1978 నవంబరు 14న పునాది రాయి పడిన ఈ వెలుగుల దివ్వె నాలుగున్నర దశాబ్దాలుగా జాతికి వెండి వెలుగులను పంచుతున్నది. నేటితో 47వ వసంతంలోకి అడుగుపెడుతోంది.

కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎన్టీపీసీ లిమిటెడ్‌కు చెందిన 2600 మెగావాట్ల రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ దక్షిణాది విద్యుత్ అవసరాలను గణనీయంగా తీరుస్తున్నది. ప్రతి ఏటా ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ ముందుకు సాగుతున్నది. 1978 నవంబరు 14 అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్ చేతుల మీదుగా పునాది రాయి పడిన ఈ ప్రాజెక్టులోని యూనిట్లు నిర్ణీత గడువుకన్నా ముందే ఉత్పత్తిని ప్రారంభించాయి.

యూనిట్లలో ఉత్పత్తి ప్రారంభ వివరాలు..

స్టేజ్-1

- 200 మెగావాట్ల 1వ యూనిట్ 1983 అక్టోబర్ 26
- 200 మెగావాట్ల 2వ యూనిట్ 1984 మే
- 200 మెగావాట్ల 3వ యూనిట్ 1984 డిసెంబర్

స్టేజ్-2

- 500 మెగావాట్ల 4వ యూనిట్ 1988 జనవరి
- 500 మెగావాట్ల 5వ యూనిట్ 1989 మార్చి
- 500 మెగావాట్ల 6వ యూనిట్ 1989 అక్టోబర్

స్టేజ్-3


- 500 మెగావాట్ల 7వ యూనిట్ 2004 సెప్టెంబర్

ఏ రాష్ట్రానికి ఎంత విద్యుత్...

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు 754 మెగావాట్లు(29శాతం)
- తమిళనాడుకు 572 మెగావాట్లు(22శాతం)
- కర్నాటకకు 416 మెగావాట్లు(16శాతం)
- కేరళకు 312 మెగావాట్లు(12శాతం)
- గోవాకు 130 మెగావాట్లు(5శాతం)
- పాండిచ్చేరికి 52 మెగావాట్లు(2శాతం)
- ఎవరికీ కేటాయించనిది (అన్ అలాటెడ్) 364 మెగావాట్లు(14శాతం)

ప్రతిష్టాత్మకమైన అమెరికా పవర్ అవార్డు సొంతం..

అంతర్జాతీయంగా ప్రతిష్టాత్మకమైన అమెరికాకు చెందిన పవర్ మేగజైన్ రామగుండం ఎన్టీపీసీని ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రాజెక్టుల్లో ఒకటిగా గుర్తించింది. మేగజైన్ ఎడిటర్ల కమిటీ గుర్తించిన 7 అత్యుత్తమ ప్లాంట్లలో రామగుండం ప్లాంటుకు ప్రపంచంలో 2015 ఏడాదికిగాను టాప్ ప్రాజెక్టుగా అవార్డును ప్రకటించింది. 130 ఏళ్ల చరిత్ర ఉన్న పవర్ పత్రిక అవార్డు లభించడం అంటే నోబుల్ ప్రైజ్ వచ్చినట్లుగా ప్రపంచంలోని విద్యుత్ సంస్థలు భావిస్తాయి.



ప్రాజెక్టుకు లభించిన అవార్డులు..

రామగుండం ఎన్టీపీసీకి ఈ 47 సంవత్సరాలలో అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు లభించాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో టస్కర్ నుంచి నాలుగు నేషనల్ అవార్డులను సాధించింది. ఎనర్జీ ఎఫిషియెన్సీ 2024 అవార్డు, ఎనర్జీ లీడర్‌షిప్ 2024 అవార్డు గ్రీన్‌టెక్ జాతీయ సేఫ్టీ ప్లాటినం అవార్డు, బిజినెస్ ఎక్స్‌లెన్స్ అవార్డు, పలుమార్లు స్వర్ణశక్తి అవార్డులు, విశ్వకర్మ జాతీయ అవార్డులు లభించాయి.

సామాజిక బాధ్యత..

విద్యుత్ ఉత్పత్తితో పాటు సామాజిక బాధ్యతపైన కూడా యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నది. గత 16 ఏళ్లలో సంస్థ సుమారు 500 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. స్వచ్ఛ భారత్‌లో రెండేళ్ల క్రితం తెలంగాణలోని 4 జిల్లాలో 11 కోట్ల రూపాయలతో 777 ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించారు. ఆయా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, విద్య, ఆరోగ్యం, వ్యవసాయానికి, స్వయం ఉపాధి కోసం సంస్థ చేయూతనిస్తోంది. సీఎస్ఆర్ విభాగం ఆధ్వర్యంలో ప్రతి ఏటా లక్షలాది రూపాయల ఖర్చుతో వివిధ సౌకర్యాలను కల్పిస్తోంది.

పర్యావరణ పరిరక్షణకు కృషి..

పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్టీపీసీ విశేష కృషి చేస్తున్నది. ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో లక్షలాది మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తోంది. ఎన్టీపీసీ పరిసర ప్రాంతంలో సుమారు 14 లక్షల చెట్లను సంస్థ సంరక్షిస్తున్నది. ప్రాజెక్టు నుంచి వెలువడే బూడిద సమస్యను నివారించడానికి సిమెంటు, ఇటుకల పరిశ్రమలకు బూడిదను సరఫరా చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రాజెక్టుకు గతంలోనే ఐఎస్‌వో-14001 గుర్తింపు లభించింది.

సమష్టి కృషితో ప్రగతి పథంలో ఎన్టీపీసీ

కేదార్ రంజన్ పాండు, ఆర్‌ఈడీ



ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్టు కార్మికుల సమష్టి కృషి ఫలితంగా రామగుండం ప్రాజెక్టు ప్రగతి పథంలో నడుస్తోంది. రక్షణతో కూడిన నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యతని స్తున్నాం. ఉత్పత్తి, రక్షణ, పర్యావరణ పరిరక్షణ, సీఎస్ ఆర్, ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం. ఎన్టీపీసీ రేజింగ్ డే సందర్భంగా సిబ్బందికి, ఈ ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు.





సీఎస్ఆర్ కింద పేద విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ, 1983లో మొదటి యూనిట్‌ను ప్రారంభిస్తున్న అప్పటి జీఎం ఎం.ఎ.హాయ్ (ఫైల్)

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

- రెండో రోజు వ్యవసాయ కళాశాల విద్యార్థుల కల్చరల్ మీట్


విద్యార్థుల నృత్య ప్రదర్శన

తంగళ్లపల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ రాష్ట్రస్థాయి ఇంటర్ కాలేజీ కల్చరల్ మీట్‌లో బుధవారం విద్యార్థుల ప్రదర్శన పలువురుని ఆకట్టుకుంది. తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో ప్రారంభమైన రెండవ రోజు కల్చరల్ మీట్ లో విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. మూడు రోజులపాటు సాగే కల్చరల్ మీట్ లో తెలంగాణలోని 11 వ్యవసాయ కళాశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు, 200 అంశాలలో తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. దీంట్లో భాగంగా బుధవారం వివిధ కళాశాల చెందిన విద్యార్థులు జానపద నృత్యం, ముకాభినయం, నాటిక లను ప్రదర్శించారు. అలాగే పలు అంశాలపై డిబేట్, క్విజ్ పోటీలలో పాల్గొన్నారు. నేడు కల్చర్ మీటు ముగింపు కార్యక్రమం ఉంటుందని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీదేవి తెలిపారు.

కన్నుల పండువగా వేంకటేశ్వర స్వామి కల్యాణం


స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

కోరుట్ల రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోన వెంకటాపూర్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణం బుధవారం వేదపండితులు కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయంలో వేదపండితులు అర్చన అభిషేక కార్యక్రమాలను జరిపి ప్రత్యేక వేదికపై అలివేలు మంగ, లక్ష్మీపద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణం జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్ని మొక్కులు చెల్లించి కార్తిక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు.

కులగణనలో బీసీలందరూ పాల్గొనాలి

- అగ్రకులాల కుట్రను తిప్పికొట్టాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

గణేశ్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కులగణనలో ఎలాంటి అపోహలకు, సందేహాలకు తావు లేకుండా బీసీ కులాల ప్రజలంతా పాల్గొనాలని, బీసీ కులాల లెక్కలు తేలడానికి సహకరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆ ధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కులగణన చైత న్య సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజ రై మాట్లాడారు. బీసీ కులాల లెక్కలు జరగకుండా అనేక మంది కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ కుట్రలను ఛేదించి బీసీలంతా అప్రమత్తంగా ఉండి వారి కులాన్ని తప్పని సరిగా నమోదు చేయించుకోవాలని ఆయన సూచిం చారు. సమగ్ర కులగణన సేకరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగు లపై కులగణన వ్యతిరేకులు అక్కడక్కడ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.

అటువంటి వారిని ప్రభు త్వం గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కులగణనపై కొందరు కావాలనే లేనిపోని అపోహవా లు సృష్టించి ప్రజల్ని తీవ్రగందరగోళంలోకి నెట్టివేస్తున్నార న్నారు. కులగణనలో పేర్కొన్న ఆర్థికపరమైన అంశాలు చెబితే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు దక్కవని, అబద్ధపు ప్రచారాన్ని చేస్తున్నారని తెలిపారు. సమగ్ర కులగణన ద్వారా బీసీ కులాల లెక్కలు తేలితే భవిష్యత్తులో తమ పీఠాలకే ఎసరు వస్తుందనే ఉద్దేశంతో కొంత మంది రాజకీయ ముసుగులో అగ్రకుల నేతలు కులగణనపై ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కుల గణలో రాష్ట్ర ప్రభుత్వం అడిగిన 56 ప్రశ్నలకు తమకు ఇష్ట మున్న సమాచారాన్ని అందించి, కులాన్ని మాత్రం తప్పని సరిగా చెప్పాలని కోరారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కుల గణన చైతన్య సదస్సుల ద్వారా బీసీ కులాలను చైతన్యం చేస్తున్నామని ఆయన తెలిపారు. కులగణనపై సందేహాల ను తీర్చడానికి సచివాలయంలో టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని, సీఎం రేవంత్‌రెడ్డి రెండు రోజులకు ఒకసారి ఉన్నత స్థాయి సమీక్ష సమా వేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి జివిస్ ఆనంద్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వరికుప్పల మధు, జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ్య, రాచమల్ల రాజు, దొగ్గలి శ్రీధర్, అంజయ్య గౌడ్, మాదాసు సంజీవ్, సురేం దర్, వట్టి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మల్యాల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మల్యాలలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠ శాలకు చెందిన శివకుమార్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల కొడిమ్యాలలో జరిగిన ఉమ్మడి జిల్లా వాలీబాల్ పోటీలలో ప్రతిభ కనబరిచాడు. దీంతో ఈ నెల 16 నుంచి 18 వరకు మెదక్ జిల్లా చేగుంటలో జరిగే రాష్ట్రస్థాయి పాఠ శాలల వాలీబాల్ పోటీలలో శివకుమార్ ఉమ్మ డి కరీంనగర్ జట్టుకు ప్రాతినిథ్యం వహించ నున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు అనుపమ, పీడీ విశ్వప్రసాద్ తెలిపారు. శివకుమార్‌ను పాఠశాల చైర్‌పర్సన్ అర్జనపల్లి రజిత, హెచ్ ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినం దించారు.

కొనసాగుతున్న గురుకుల క్రీడా పోటీలు


మానకొండూర్ గురుకుల పాఠశాలలో జమ్మికుంట-రుక్మాపూర్ కబడ్డీ మ్యాచ్

మానకొండూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దేవంపల్లి గురుకుల పాఠశాలలో జోనల్ స్థాయి క్రీడాపోటీలు కొనసాగుతున్నాయి. బుధవారం వివిధరకాల అంశాల్లో పోటీలు నిర్వహిం చారు. రాజన్న సిరిసిల్ల జోన్ పరిధిలోని కరీంనగర్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన 1190 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. గురువారం క్రీడల ముగింపు కార్యక్రమం, బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఇల్లంతకుంట, నవంబరు 13 (ఆంధ్రజ్యో తి):ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసు కను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.ఇల్లంతకుంట సమీపంలోని బిక్కవాగు నుంచి ఇసుకను తరలిస్తున్నారనే సమాచా రం మేరకు దాడులు చేసినట్లు పేర్కొన్నా రు. రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని వంతడుపులకు చెందిన నర్సయ్య, బా బు, కంది కట్కూర్‌కు చెందిన అరుణ్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పల్లె ప్రకృతి వనం చెట్లు నరికిన వారిపై కేసు

వీణవంక నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోర్కల్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనం చెట్లను నరికిన వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. పోలీసులు వివరాల ప్రకారం.. పల్లె ప్రకృతి వనంలో కోర్కల్‌కు చెందిన పూదరి కృష్ణ, ఊదరి అనిల్‌గౌడ్ మరి కొంతమందితో కలిసి 32 చెట్లను నరికివేశారన్నారు. కోర్కల్ పంచాయతీ కార్యదర్శి బొడ్డు మధుకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బేగంపేట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌పై చీటింగ్ కేసు నమోదు

రామగిరి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని బేగంపేట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మండే హేమపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు బుధవారం ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు. కొన్ని రోజులుగా ఖాతాదారులకు సంబంధిం చిన డబ్బులను వారి ఖాతాల్లో జమచేయకుండా సొంత అవసరాలకు వాడు కోవడం, అదేవిధంగా ఫిక్స్‌డ్ డిపాజిట్ల అకౌంట్ ఖాతాదారుల వద్ద డబ్బులు తీసుకుని వారికి దొంగ పాస్‌బుక్కులు జారీ చేశారు. ఈ విషయమై విచారణ చేపట్టిన పోస్టల్ అధికారులకు 54మంది బాధితుల వద్ద 34లక్షల87వేల 22 రూపాయలు దుర్వినియోగం చేసినట్లుగా గుర్తించారు. దీనిపై గోదావరిఖని పోస్ట్ ఆఫీసు డివిజన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బుధవారం మంథని సీఐ రాజు, ఎస్ఐ చంద్రకుమార్‌లు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. గ్రామంలోని పలువురు బాధితులను అడిగి తెలుసుకున్నారు. మిగతా ఎవరైనా బాధితులు ఉన్నట్లైయితే స్టేషన్‌లో సంప్రదించాల్సిందిగా సీఐ సూచించారు.

ఒకరి అరెస్టు

కోనరావుపేట నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమిని పట్టా చేయిస్తానని మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పెద్దపల్లి స్వామి అనే రైతు పొలం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఎండీ పాషా అనే వ్యక్తి పట్టా చేయిస్తానని నమ్మబలికాడు. మోసపూరితంగా రూ.40 వేలను తీసుకున్నాడు. పట్టా చేయమంటే చేయకుండా తప్పించుకుంటున్నాడు. బాధితుడు స్వామి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

వాహన తనిఖీలు

కరీంనగర్ క్రైం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు చోట్ల వాహనాలను పోలీసులు బుధవారం రాత్రి తనిఖీలు చేశారు. ఇందిరాచౌక్‌తోపాటు పలు కూడళ్లలో వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులను అదుపులోకి వివరాలు సేకరించి ప్రశ్నించారు. వాహనాల ధ్రువీకరణ పత్రాలతోపాటు, డ్రైవింగ్ లైసెన్స్‌లు తనిఖీ చేశారు. డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న ఇద్దరి అరెస్ట్


నిందితులను చూపుతున్న సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై కిరణ్‌కుమార్

మల్లాపూర్, నవంబరు, 13 (ఆంధ్రజ్యోతి) : యువత, విద్యార్థులు వ్యసనాలకు బానిస కావొద్దని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామ శివారులో గంజాయి సేవిస్తూ పట్టుబడిన నిందితులను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఎస్సై కిరణ్‌కుమార్‌తో కలిసి వివరాలను తెలిపారు. మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామానికి చెందిన కండెల రవితేజ, రత్నాపూర్‌కు చెందిన సుద్దపల్లి సాయికుమార్ ఇద్దరు గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో ఎస్సైతో కలిసి దాడులు చేశామన్నారు. వారి వద్ద ఉన్న సుమారు 200గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వారు కొంత కాలం నుంచి గంజాయి తీసుకొచ్చి వాటిని చుట్టు పక్కల ఉన్న గ్రామాల్లోని యువతకు విక్రయిస్తున్నట్లు తెలిపారన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఎస్‌యూలో ఏఐపై వర్క్‌షాప్



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ బి విష్ణువర్ధన్

గణేశ్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): శాతవాహన యూనివర్సిటీ సైన్స్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో సైన్స్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా కృత్రిమ మేధా (ఏఐ), దాని అనువర్తనాలు అనే అంశంపై బుధవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్ మాట్లాడుతూ, కృత్రిమ మేధ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఒక ప్రత్యేక అధ్యాయాన్ని లిఖిస్తుందన్నారు. ముఖ్యంగా వైద్యరంగంలో చాలా మార్పులను తీసుకువస్తుందని తెలిపారు. అనంతరం హైదరాబాద్ జేఎన్‌టీయూ ప్రొఫెసర్ బి విష్ణువర్ధన్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచాన్ని శాసించబోయే టెక్నాలజీగా కృత్రిమ మేధను అభివర్ణించారు. సైన్స్‌కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ జయంతి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కృత్రిమ మేధపై అవగాహన ప్రతీ ఒక్కరికి అవసరం అని తెలిపారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎం అర్జున్ గౌడ్, జి నరసింహచారి, విజయేశ్వరి, ఇతర విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అరుణాచలం ప్రత్యేక బస్సులకు విశేష ఆదరణ

- ఇకపై ప్రతీ పౌర్ణమికి ప్రత్యేక బస్సులు
- ఆర్టీసీ ఆర్ఎం ఎన్ సుచరిత

భగత్‌నగర్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో పౌర్ణమిగిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తులకోసం కరీంనగర్ రీజియన్ పరిధిలో నడిపించిన ఐదు ప్రత్యేక బస్సులకు ప్రయాణికుల నుంచి విశేష ఆదరణ లభించినట్లు ఆర్ఎం సుచరిత ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్, హుస్నాబాద్, వేములవాడ, గోదావరిఖని, జగిత్యాల నుంచి కార్తీకపౌర్ణమి సందర్భంగా అరుణాచలంలో గిరి ప్రదక్షిణ కోసం ఐదు బస్సులను వేయగా అన్ని బస్సుల్లో సీట్లు పూర్తికావడమే కాకుండా, ఇంకా చాలా మంది అరుణాచల క్షేత్రానికి వెళ్లేందుకు ముందుకు వచ్చారన్నారు. ఇకపై ప్రతీ పౌర్ణమి రోజున ప్రత్యేక బస్సులను నడిపిస్తామని ఆర్ఎం తెలిపారు.

'పీఎం సూర్యఘర్'తో సౌర వెలుగులు

- తగ్గనున్న విద్యుత్ చార్జీల భారం
- సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు రూ. 78 వేల వరకు సబ్సిడీ



ఇళ్లపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్స్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

చలికాలమైనా, ఎండ కాలమైనా ఫ్యాన్లు, ఏసీలు వేసుకోక తప్పని వాతావరణం... దిగువ మధ్య తరగతి కుటుంబమైనా.. అల్పాదాయ కుటుంబమైనా కూలర్, రిఫ్రి జిరేటర్, టీవీ సాధారణమైన రోజులు ఇవి.... దీంతో విద్యుత్ వినియోగం ఎక్కువైపోయి చార్జీల భారం తడిసిమోపెడవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం నెలకు200 యూనిట్ల వినియోగం వరకు జీరో బిల్ ఇస్తూ ఆ చార్జీల భారాన్ని మోస్తున్నా దిగువ మధ్యతరగతి కుటుంబానికి నెలకు 250నుంచి 300 యూనిట్లకు వరకు విద్యుత్ వినియోగం తప్పనిసరి అవుతోంది. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి 'సూర్య ఘర్.. ముఫ్త్ బిజిలీ యోజన' ప్రజలకు వరంగా మారింది.

కేంద్ర ప్రభుత్వ సబ్సిడీలు

సౌరవిద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద రెండు కిలో వాట్ల సామర్థ్యంగల సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకునేందుకు కిలో వాట్‌కు 30 వేల రూపాయలు సబ్సిడీగా ఇస్తోంది. రెండు కిలో వాట్స్ ప్యానళ్ల ఏర్పాటుకు 60 వేలు, అదనంగా మరో కిలో వాట్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకుంటే 18 వేల సబ్సిడీని ఇస్తుంది. మూడు కిలో వాట్స్ సామర్థ్యం వరకు గృహావసరాల కోసం ప్యానళ్లను ఏర్పాటు చేసుకుంటే 78వేల సబ్సిడీని పొందే అవకాశం ఉన్నది. ఆపై కెపాసిటీ ఉన్న ప్యానళ్లను అమర్చుకుంటే 78వేల రూపాయల సీలింగ్‌తో సబ్సిడీ అందజేస్తున్నది. 150 యూనిట్ల విద్యుత్ వినియోగం ఉన్నవారు రెండు కిలో వాట్స్ వరకు 150 నుంచి 300 విద్యుత్ వినియోగం ఉన్నవారు రెండు నుంచి మూడు కిలో వాట్స్ వరకు, 300 యూనిట్లపై వినియోగం ఉన్నవారు మూడు కిలో వాట్స్ సామర్థ్యం ఉన్న ప్యానళ్లను ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. మూడు కిలోవాట్స్ సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకోవడానికి 2.10 లక్షల నుంచి 2.35 లక్షల రూపాయల వరకు ఖర్చు వుతుంది. ఇందులో 78వేల రూపాయలు కేంద్రం సబ్సిడీ పోను వినియోగదారుడు 1.52 లక్షలు వెచ్చించాల్సి ఉంటుంది.

మిగులు విద్యుత్‌ను అమ్ముకునే అవకాశం

మూడు కిలో వాట్ల సోలార్ ప్యానళ్ల నుంచి నెలకు వాతావరణ పరిస్థితుల మేరకు 320 నుంచి 340 యూనిట్ల సోలార్ పవర్ ఉత్పత్తి అవుతుంది. వినియోగదారుడు అందులో250 యూనిట్లను వినియోగించుకుంటే మిగిలిన 90యూనిట్ల విద్యుత్‌ను డిస్కమ్ కొనుగోలు చేస్తుంది. 250యూనిట్ల విద్యుత్ వినియోగించుకుంటే యూనిట్ చార్జీలు, ఇతర చార్జీలు కలుపుకొని 2,500 రూపాయల వరకు వెచ్చించాల్సి వస్తుంది. ఈ బిల్లు తప్పడంతోపాటు మిగిలిన 90 యూనిట్ల విద్యుత్‌కు డిస్కమ్ యూనిట్‌కు ఐదు రూపాయల చొప్పున 450 రూపాయలు చెల్లిస్తుంది. వినియోగదారుడు సోలార్ విద్యుత్ ప్యానళ్ల ఏర్పాటుకు 1.52 లక్షలు వెచ్చిస్తే నెలకు మూడు వేల రూపాయల విలువ చేసే విద్యుత్‌ను పొందే అవకాశమున్నది.

బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం

సోలార్ విద్యుత్ కోసం వినియోగదారులు తమ ఇళ్ల లో ఎలక్ట్రిసిటీ ఫిట్టింగ్‌ల్లో ఎలాంటి మార్పులు చేసుకో వలసిన అవసరం లేదు. ఇంటికి ఉన్న మీటర్‌ను మార్చి దాని స్థానంలో ఇన్‌పుట్, అవుట్‌పుట్ సదుపాయముండే ప్రత్యేక మీటరును అమర్చుతారు. ఈ మీటరుతో సోలార్ ప్యానళ్ల ద్వారా ఉత్పత్తిఅయ్యే విద్యుత్‌ను వినియోగించుకోగా మిగిలింది ఎప్పటికప్పుడు డిస్కమ్‌లకు చెందిన గ్రిడ్‌కు వెళ్లిపోతుంది. రాత్రి పూట వినియోగదారులు డి స్కమ్‌ల నుంచి సరఫరాఅయ్యే విద్యుత్‌ను వినియోగించుకోవచ్చు. డిస్కమ్‌లు ఇంటిలో ఉత్పత్తి అయ్యే సోలార్ విద్యుత్ ఎంత, వినియోగించుకున్నది ఎంత... లెక్కించి మిగిలిన విద్యుత్‌కు యూనిట్‌కు ఐదురూపాయల చొప్పున యజమానికి చెల్లిస్తారు. సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసుకో వడానికి బ్యాంకులు రుణసౌకర్యాన్ని ఏడు శాతం వడ్డీపై అందిస్తున్నాయి. హౌసింగ్ సొసైటీ గ్రూపులకు, అపార్టుమెంట్లకు, రెసి డెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లకు కేంద్ర ప్రభుత్వం కిలోవాట్‌కు 18 వేల రూపాయల చొప్పున మూడు కిలోవాట్స్ సోలార్ ప్యానళ్ల వరకు 54వేల సబ్సిడీని అందజేస్తుంది. ఈ సంస్థలు రిజిస్టర్‌అయి ఉండాల్సి ఉంటుంది.

పెరుగుతున్న ఆదరణ

ఉమ్మడి జిల్లా పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లా సెస్ పరిధిలో ఉన్నది. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలు ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీ ఎల్) పరిధిలో ఉండడంతో ఈ జిల్లాల్లో తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధనవనరుల అభివృద్ధి సంస్థ (టీజీఆర్ ఈడీసీవో) లిమిటెడ్ ద్వారా పీఎం సూర్యఘర్.. ముఫ్త్ బిజిలీ యోజనను అమలుచేస్తున్నారు. ఇప్పటి వరకు కరీంనగర్ జిల్లాలో 529 మంది, జగిత్యాలలో 205మంది, పెద్దపల్లిలో 208 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి ఇళ్లలో సోలార్ విద్యుత్ ప్యానళ్లను అమర్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో సౌరవిద్యుత్

పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ ప్యానళ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏర్పాటును తప్పనిసరి చేస్తూ కలెక్టర్లకు లేఖలు రాశారు. ఈ అంశంపై టీజీ రెడ్‌కో అధికారులు అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, మార్కెట్ గోడౌన్లు, కాళేశ్వరం ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్లలో సోలార్ విద్యుత్ ప్యానళ్ల ఏర్పాటుకు అవకాశాలున్నాయని రెడ్‌కో జిల్లా మేనేజర్ సందీప్‌కుమార్, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కె లక్ష్మీకాంతరావు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వినియోగించే విద్యుత్‌కు ఎన్‌పీడీసీఎల్‌కు యూనిట్‌కు తొమ్మిది రూపాయల చొప్పున చెల్లిస్తున్నారు. ఈ పథకం కింద సోలార్ విద్యుత్ యూనిట్‌కు 3.74 రూపాయల మాత్రమే చార్జీలుగా తీసుకోనున్నారు. ఈ విద్యుత్ వినియోగంతో ఒక్కో యూనిట్‌పై ప్రభుత్వానికి ఐదు రూపాయలపైగానే ఆదా అయ్యే అవకాశముండడంతో అన్ని కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయని చెప్పారు. గృహ వినియోగానికి సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు విషయంలో ప్రజలకు అవగాహన పెరిగిందని, ఇప్పుడిప్పుడే ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా సబ్సిడీ పొందేందుకు దరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు.

కొత్త బియ్యంతో అన్నం ముద్దలవుతోంది

- రీజినల్ కో ఆర్డినేటర్ అంజలి



గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌సీవో అంజలి

తిమ్మాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కొత్త బియ్యంతో సరిగా వండకపోవడంతో అన్నం ముద్దలుగా మారి విద్యార్థులు ఇబ్బంది పడ్డారని రీజినల్ కో ఆర్డినేటర్ అంజలి తెలిపారు. మండలంలో రామకృష్ణకాలనీలోని గన్నేరువరం మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, కళాశాలను రీజినల్ కో ఆర్డినేటర్ అంజలి బుధవారం సందర్శించారు. పాఠశాలలో వారం రోజులుగా విద్యార్థులకు ముద్దలుగా మారిన అన్నం పెడుతున్నారని పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఈ మేరకు ఆర్‌సీవో అంజలి పాఠశాలకు వచ్చి ప్రిన్సిపాల్, సిబ్బందితో మాట్లాడారు. మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆర్‌సీవో మాట్లాడుతూ విద్యార్థులు, సిబ్బందితో కలిసి డైనింగ్‌హాల్‌కు వెళ్లి వంట చేసే వారితో మట్లాడానన్నారు. పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కొత్త బియ్యాన్ని ఎలా వండాలనే విషయంపై వంటలు చేసేవారిని సూచనలు చేశామన్నారు. ఇక ముందు అన్నం మెత్తగా కాకుండా చూసుకుంటామని తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

కోల్‌సిటీటౌన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ అభినందించారు. ఇటీవల సంగారెడ్డిలో జరిగిన అండర్-14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కరాటే పోటీల్లో బంగారు పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. రామగుండంలో అండర్-17 రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కరాటే అసోసియేషన్ ప్రతినిధులు తగరపు శంకర్, సురేష్, శ్రీనివాస్, శంకర్, రాజ్‌కుమార్‌ను ఎమ్మెల్యే అభినందించారు.

ఆలయాలకు కార్తీక శోభ



గోదావరికి హారతి ఇస్తున్న అర్చకులు

ధర్మపురిలో కార్తీక భక్తుల సందడి

ధర్మపురి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో బుధవారం కార్తీక భక్తుల సందడి నెలకొంది. స్థానిక లక్ష్మీ నృసింహ స్వామి, అనుబంధ రామలింగేశ్వ స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది. గోదావరి నదిలో భక్తులు కార్తీక స్నానాలు ఆచరించారు. నరసింహుడి ఆలయంలో భక్తులు అభిషేకాది పూజలు, కుంకుమార్చన, స్వామి వారల నిత్య కల్యాణం జరిపించి పూజలు చేశారు. కార్తీక మాసం పురస్కరించుకుని ధర్మపురి వద్ద గోదావరి హారతి పన్నెండవ రోజు బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఆలయ సిబ్బంది, అర్చకులు గోదావరి నది వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు నదీ మాతకు హారతి ఇచ్చారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు

రాజన్న ఆలయంలో ..

వేములవాడ కల్చరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సామూహిక కార్తీకదీపోత్సవం కొనసాగుతోంది. బుధవారం రాజన్న ఆలయ అధికారులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ఓపెన్ స్లాబ్‌లో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సామూహిక కార్తీకదీపాలను వెలిగించారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సాధరణ భక్తుల రద్దీ నెలకొంది. రాజన్న దర్శనానికి వచ్చిన భక్తులు ముందుగా తలనీ లాలు సమర్పించి ఆలయ ధర్మగుండంలో పవిత్రస్నానాలను ఆచరించారు. క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన భక్తులు పార్వతిపరమేశ్వరులను దర్శించుకున్నారు. భక్తులు రాజన్న ఆలయం ముందు కార్తీక దీపాలను వెలిగించారు.



వేములవాడలో కార్తీక దీపోత్సవం

రాజన్న సేవలో తొగుట పీఠాధిపతి

వేములవాడ రాజరాజేశ్వరస్వామిని తొగుట పీఠాధిపతి మాధవనంద సరస్వతి స్వా మి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అద్దాల మండపంలో అర్చకులకు, అధికా రులకు ప్రసాదం అంద జేశారు.

యూనివర్సిటీ మైదానంలో సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి కృషి

- శాతవాహన వీసీ ఉమేష్ కుమార్
- ఎస్‌యూ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం



జెండా ఊపి అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభిస్తున్న వీసీ ఉమేష్ కుమార్

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): శాతవాహన యూనివర్సిటీ క్రీడా మైదానంలో అథ్లెటిక్స్ నిర్వహణ కోసం సింథటిక్ ట్రాక్ నిర్మించేందుకు కృషి చేస్తానని శాతవాహన యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్ అన్నారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని అంతర్ డిగ్రీ కళాశాలల మహిళలు, పురుషుల అథ్లెటిక్స్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ క్రీడాకారులు అథ్లెటిక్స్‌లో రాణిస్తుండడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. అంతర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనే శాతవాహన క్రీడాకారులకు అవసరమైన వసతులను ఏర్పాటు చేస్తామన్నారు. యూనివర్సిటీ మైదానంలో వరుసగా రెండు సంవత్సరాలపాటు పీ సెట్‌ను విజయవంతంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణతో క్రీడల్లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి నజీముద్దీన్, ఎస్‌యూ ఫిజికల్ డైరెక్టర్ విజయకుమార్, వివిధ డిగ్రీ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు నాగేశ్వర్‌రావు, శ్రీధర్ రావు, పి శ్రీనాథ్ రెడ్డి, దినేష్ పర్వీన్, కదారి రవి, వరుణ్ కృష్ణ, దేవిక, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రైళ్ల రాకపోకలకు అంతరాయం

- శరవేగంగా ట్రాక్ మరమ్మతులు
- ఇతర మార్గాల ద్వారా పలు రైళ్ల మళ్లింపు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎంపీ, దక్షిణ మధ్య రైల్వే జీఎం, కలెక్టర్



పట్టాలను సరిచేస్తున్న కార్మికులు, యంత్రాలు

పెద్దపల్లి రూరల్/పాలకుర్తి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ రైల్వే స్టేషన్, కన్నాల మధ్య మంగళవారం రాత్రి గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో ఢిల్లీ, చెన్నై, సికింద్రాబాద్‌లకు వెళ్లే సుమారు 31 రైళ్లను రద్దు చేయడంతో పాటు పలు రైళ్లను దారి మళ్లించారు. ఘటనా స్థలాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సందర్శించి ప్రమాద వివరాలు అడిగితెలుసుకున్నారు. త్వరగా పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల మార్గంలోని ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష సంఘటనా స్థలాన్ని సందర్శించి సింగరేణి సంస్థతో మాట్లాడి ఘటనా స్థలానికి భారీ క్రేన్‌లను వచ్చే విధంగా చర్యలు చేపట్టి పనులను ప్రారం భించారు. ఆయన వెంట పాలకుర్తి తహ సీల్దార్ జ్యోతి, పలువురు అధికారులు ఉన్నారు.



పనుల వివరాలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

31 రైళ్లను రద్దు చేసిన అధికారులు

పెద్దపల్లి జిల్లాలో గూడ్స్ రైలు పట్టాలు తప్పిన దృష్ట్యా అధికారులు 31 రైళ్లను రద్దు చేయడంతో పాటు పలు రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించారు. నర్సాపూర్- సికింద్రబాద్, సికింద్రబాద్- నాగ్‌పూర్, హైదరాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్, సికింద్రాబాద్-కాగజ్‌నగర్, కాజీపేట-సిర్పూర్ టౌన్, సిర్పూర్ టౌన్ - కరీంనగర్, కరీంనగర్ - బోధన్, సిర్పూర్ టౌన్- భద్రాచలం రోడ్, భద్రాచలం రోడ్-బల్లార్ష, బల్లార్ష-కాజీపేట, యశ్వంత్‌పూర్- ముజఫర్‌పూర్ రైళ్లను రద్దు చేశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

- విజయోత్సవాలకు నిధులుంటాయి కానీ బకాయిలకు లేవా?
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి



మాట్లాడుతున్న కసిరెడ్డి మణికంఠరెడ్డి

భగత్‌నగర్, నవంబరు13 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా విజయోత్సవం నిర్వహించడానికి నిధులు ఉంటాయి కాని.. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడానికి లేవా అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్థికలోటు ఉందంటూ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. విజయోత్సవాలను నిర్వహించకుండా విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ గురుకులాలల్లో తరుచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని, విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపించారు. గురుకుల పాఠశాలల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆత్మహత్యలు ఆగడంలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే బాసర ట్రిపుల్ ఐటీని సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుంటామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, అధికారంలోకి వచ్చి 11నెలలు అవుతున్నా ట్రిబుల్ ఐటీ ఊసెత్తడం లేదని మండిపడ్డారు. యూనివర్సిటీల్లో టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులభర్తీ చేయడం లేదన్నారు. విద్యారంగంపై ఇప్పటివరకు సమీక్ష లేదని, విద్యరంగ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళదామంటే అపాయింట్‌మెంట్ దొరకడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి, విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామరాపు వెంకటేష్, మచ్చ రమేశ్, నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్‌రెడ్డి, శ్రావణ్, సాయి పాల్గొన్నారు.

కాళోజీకి ఘన నివాళి

కరీంనగర్ రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం నగునూరు గ్రామంలోని సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రజాకవి కాళోజీ వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగు విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి మాలతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి సమత, తెలుగు విభాగాధిపతి ఎర్రోజు వేంకటేశ్వర్లు, పద్మజ, టి సురేశ్ కుమార్, కవిత, కె గీతారాణి, స్వప్న, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

షాపుల నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

కరీంనగర్ కల్చరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): దేవాదాయశాఖ పరిధిలోని కమాన్ వద్ద గల పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి చెందిన ఆరు రేకుల షెడ్లలో షాపులు కిరాయికి నిర్వహించుకునేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఈవో వుదయల వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. జౌత్సాహికులు ఈ నెల 20న ఉదయం 11 గంటలకు ఆలయంలో జరిగే వేలంలో పాల్గొనాలని కోరారు.

పూజాసామగ్రి అమ్మకానికి..

కరీంనగర్ కల్చరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): దేవాదాయశాఖ పరిధిలోని మార్కెట్‌రోడ్ వేంకటేశ్వరాలయంలో సంవత్సర కాలం పాటు టెంకాయలు, వాహన పూజా సామగ్రి అమ్ముకునే హక్కు కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఈఓ కందుల సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. జౌత్సాహికులు ఈ నెల 28న మధ్యాహ్నం 12 గంటలకు ఆలయంలో జరిగే బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం

కరీంనగర్ రూరల్, నవంబర్ 13 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం చెర్లబూత్కూర్‌లో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, హైమాస్ట్ లైట్‌ను కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, మాజీ సర్పంచ్ దాసూరి రమణారెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

కులవృత్తులను ప్రోత్సహించేలా బల్దియా చర్యలు

- మేయర్ సునీల్‌రావు

కరీంనగర్ టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కులవృత్తులను ప్రోత్సహించేలా నగరపాలక సంస్థ చర్యలు చేపట్టిందని మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా 34వ డివిజన్ గోదాంగడ్డలో నిర్మించిన యాంత్రీకృత దోబీఘాట్‌ను బుధవారం మేయర్ యాదగిరి సునీల్‌రావు, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ సందర్శించారు. యంత్రాలను ఆన్‌చేసి యాంత్రీకృత దోబీఘాట్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ నగరపాలక సంస్థ ద్వారా నిర్మాణం చేసిన ఆధునాతన యాంత్రీకృత దోబీఘాట్‌ను సక్రమంగా వినియోగించుకొని కులవృత్తిని కొనసాగించాలని రజకులకు సూచించారు. కుల వృత్తిని ప్రోత్సహించి రజకులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకూడదని నగరపాలక సంస్థ ద్వారా రెండు కోట్ల నిధులతో మోడ్రన్ దోబీఘాట్ నిర్మాణం చేశామని చెప్పారు. ఈ యంత్రాలతో ఒక గంటకు 240 దుస్తులు, ఒక్క రోజుకు 2,500 దుస్తులు వాషింగ్ చేయడమే కాకుండా, వాటిని ఐరన్ చేసే సౌకర్యం కల్పించామన్నారు. కొద్దిరోజులుగా దోబీఘాట్‌కు విద్యుత్ సమస్యతో ఇబ్బంది ఏర్పడిన పుట్టికే ఆ సమస్యను త్వరగా పరిష్కరించుకొని ఆధునాతన యంత్రీకృత దోబీఘాట్ పూర్తిస్థాయిలో వాడుకలోకి తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షకీరా అంజుమ్, బర్కత్ అలీ, రజక సహకార సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మేయర్ సునీల్‌రావు

జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 18 నుంచి 21 వరకు జాతీయ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రంలోని నడియాద్‌లో జరగనున్న 68వ జాతీయ స్థాయి అండర్-14 బాలికల ఆర్చరీ చాంపియన్‌షిప్ పోటీలకు పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు తాడూరి హర్షిత, తాడూరి హరిణి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన 68వ రాష్ట్రస్థాయి అండర్-14 బాలికల ఆర్చరీ చాంపియన్‌షిప్ పోటీల్లో హర్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండో స్థానం సాధించిందని, హరిణి నాలుగో స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ ప్రసాద్‌రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రశ్మిత, వినయ్‌సాయి ప్రసాద్, టీఎన్‌ రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్తలు భవానీ, సంతోష్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ రాజు, గోలి సుధాకర్ అభినందించారు.

అమ్మాయిలకు ఆత్మరక్షణ అవసరం

- ఏసీపీ వెంకటరమణ

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి అమ్మాయి తమకు తాము రక్షించుకోవడానికి కరాటే నేర్చుకోని ఉండాలని కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ అన్నారు. బుధవారం ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నగరంలోని భగత్‌నగర్ సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో కరాటే పోటీ పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ వెంకటరమణ హాజరై విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. సుమారు 235 మంది విద్యార్థులు పాల్గొని కరాటేలో వివిధ స్థాయి బెల్టులను సాధించినట్లు ఒకినావా సంస్థల చీఫ్ ఎగ్జామినర్ కె వసంత్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ శ్రీపాల్ రెడ్డి, కరాటే ఇన్‌స్ట్రక్టర్లు పుల్లూరి శ్రీనివాస్, మోయిజ్, రవీందర్ రెడ్డి, తేజస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'కేసుల భయంతోనే ఢిల్లీకి కేటీఆర్'

కరీంనగర్ అర్బన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఫార్ములా ఈ రేస్‌కు నిబంధనల విరుద్ధంగా 55 కోట్లు కేటాయించడంకు సంబంధించిన కేసు భయంతోనే మాజీ మంత్రి కేటీఆర్ ఢిల్లీకి పరుగులు పెట్టారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కేసు నమోదు చేసి, విచారణ కోసం గవర్నర్ అనుమతి కోరడంతో భయం పట్టుకుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అప్పులు 2.0 టిండర్లు ఖరారు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పాలనతో రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డిని పనిపాలనను ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.

21న ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ మహాసభ నాయకులు

గణేశ్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు ఈనెల 21న నిర్వహించనున్నట్లు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం ముదిరాజ్ తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ముదిరాజ్ నాయకులు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భవించిందన్నారు. ప్రతీ గ్రామంలో, పట్టణంలో, జిల్లా కేంద్రంలో ముదిరాజ్ జెండా ఎగరవేయాలన్నారు. ర్యాలీలు నిర్వహించి సంబరాలతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువత అధ్యక్షుడు వంగల బాలు ముదిరాజ్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్ పిట్టల రవీందర్ ముదిరాజ్, జిల్లా ముదిరాజ్ మహిళా విభాగం అధ్యక్షురాలు బండారి లావణ్య, జిల్లా యువత అధ్యక్షుడు రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ దృష్టి

(5వ పేజీ తరువాయి)

కాంగ్రెస్ అభ్యర్థులుగా తెరపైకి వచ్చిన వారు ఈ అంశాలపై కొంతకాలంగా నియోజకవర్గ పరిధిలో ఏమేమి మాట్లాడారు.. వారి మాటలకు పట్టభద్రుల్లో ఎంత వరకు సానుకూలత ఉన్నది. అన్న అంశాలను సునీల్‌కనుగోలు బృందం పరిశీలించిందని తెలిసింది. వీటన్నింటిని పరిగణలోకి తీసుకొని మెజార్టీ పట్టభద్రుల అభిప్రాయాల మేరకు నరేందర్‌రెడ్డి, హరికృష్ణ పేర్లను సిఫారసు చేసిందని సమాచారం.

మానేరు వాకర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



వాకర్స్‌తో మాట్లాడుతున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

కరీంనగర్ అర్బన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ శివారులోని దిగువ మానేరు జలాశయం కట్టపై వాకర్లకు ఇబ్బందికరంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆయన బుధవారం ఎల్ఎండీ కట్టపై వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేశారు. 'ఉండరాని ఎల్ఎండీ, అలంకారప్రాయంగా విద్యుత్ దీపాలు' పేరుతో 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన వార్తకు స్పందించిన సుడా చైర్మన్ బుధవారం ఉదయం మానేరు కట్టను సందర్శించి వాకర్స్‌తో సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్‌పోల్‌ల మరమ్మతులతో పాటు, కట్టకు ఇరువైపులా చెట్లను తొలగిస్తామని హామీ ఇచ్చారు. వాకర్స్ సౌకర్యార్థం యోగా కేంద్రం ఏర్పాటుకు, జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డిని మానేరు వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు ఆనందం, కనకాచారి ఆధ్వర్యంలో సన్మానించారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

గణేశ్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): బాసర ఐఐఐటీలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినికి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఏబీవీపీ నగర శాఖ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి అమూల్య నందు మాట్లాడుతూ ఐఐఐటీ బాసరలో పీయూసీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యపై నిరసన తెలియజేయడానికి వెళ్లిన ఏబీవీపీ కార్యకర్తలపై సెక్యూరిటీ సిబ్బంది దాడిలో పలువురు గాయపడ్డారని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ యోగేష్, అనిల్, నగర సంయుక్త కార్యదర్శి గొట్టాల విఘ్నేష్, హర్షిత్, హరీష్ రంజిత్, అజయ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలి

భగత్‌నగర్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): విద్యార్థులతో పనులు చేయిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాంపెల్లి అరవింద్, గజ్జెల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం మంకమ్మతోటలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంకమ్మతోటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల విద్యార్థులతో పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బోగేష్, రత్నం, సుకేష్, సంధ్యకుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎన్నీల ముచ్చట్లు

కరీంనగర్ కల్చరల్, నవంబర్ 13 (ఆంధ్రజ్యోతి): తెరవే ఆధ్వర్యంలో శుక్రవారం 139వ ఎన్నీల ముచ్చట్లు రైల్వే స్టేషన్ రోడ్, కిసాన్‌నగర్, సిద్ధార్థ కాలనీ రోడ్ నంబర్3లో గల బహుజన కవి, గాయకుడు మానుపాటి రాజయ్య (10-5-ఇ0036) నివాసంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు సీవీ కుమార్, దామరకుంట శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కవులు, రచయితలు చిన్న కథలు, కవితలతో సాయంత్రం 6 గంటలకు హాజరు కావాలని కోరారు.

విద్యార్థులకు ట్రంకు పెట్టెలు పంపిణీ

గణేశ్‌నగర్, నవంబర్ 13 (ఆంధ్రజ్యోతి): మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, గర్ల్ బల్బీర్ కౌర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా చెన్నమల్ల శ్రీశక చైతన్య హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో అందుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ట్రంకు పెట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాతవాహన జేసీస్ వ్యవస్థాపక చైర్మన్ చెన్నమల్ల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కొత్త ప్రకాశ్

కరీంనగర్ టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కొత్త ప్రకాశ్‌ను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు కన్నకృష్ణ నియామక పత్రాన్ని బుధవారం విడుదల చేశారు. తన నియామకానికి సహకరించిన అధ్యక్షుడు కన్నకృష్ణ, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి పడమటం టి శ్రీనివాస్, ఆవోపా రాష్ట్ర సలహాదారుడు గంజి స్వరాజ్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

కరీంనగర్ క్రైం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అపరిచిత వ్యక్తులతో అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ మహిళా రాణా సీఐ, షీటీమ్ ఇన్‌చార్జి పి శ్రీలత అన్నారు. జ్యోతినగర్‌లోని సెంట్ అల్ఫోన్స్ స్కూల్లో బుధవారం షీటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీలత మాట్లాడుతూ పోకిరీల వేధింపులపై భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి షీటీం పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. యువతులు, విద్యార్థినులు సామాజిక మాధ్యమాలను ఉపయోగిస్తున్న సమయాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత సమాచారం, ఫొటోలు షేర్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టీ సేఫ్ యాప్, డయల్ 100 ప్రాముఖ్యత, ఆపద సమయాల్లో ఎలా వినియోగించాలనే అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ విజయమణి, షీటీం పోలీసులు, స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న షీటీం ఇన్‌చార్జి శ్రీలత

కామన్ స్కూల్ విధానమే సామాజిక సమస్యలకు పరిష్కారం : టీపీటీఎఫ్

కరీంనగర్ టౌన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కామన్‌స్కూల్ విధానమే సామాజిక సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గమని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాదుగుల రాములు అన్నారు. బుధవారం నగరంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి అధ్యక్షతన టీపీటీఎఫ్ జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ, సామాజికరంగ సంక్షోభానికి కారణం నిర్బంధమైన విద్యారంగమే ప్రధాన కారణమని అన్నారు. దీన్ని రద్దుచేసి కామన్ స్కూల్ విధానాన్ని కొఠారీ సూచించిన మేరకు అమలు చేయాలని అన్నారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జంకె రాంచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బీ సుధాకర్, ఉపాధ్యక్షులుగా బీ సుధారాణి, ఎన్ రామస్వామి, కె వొజ్జయ్య, సీహెచ్ అంజనేయరావు, ఎం అవినాష్, పి శ్రీధర్, కార్యదర్శులుగా ఎన్ శ్రీనివాస్, జి చంద్రమౌళి, పి లక్ష్మీ రాజం, కెంసారపు తిరుపతి, యామ తిరుపతి, ఎన్నికైనట్లు ఎన్నికల పర్యవేక్షకుల మాదుగుల రాములు, గుంటి ఎల్లయ్య తిరుపతి ప్రకటించారు.

'పార్టీ సంస్థాగత నిర్మాణానికి కృషి చేయాలి'

ఇల్లందకుంట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రతి కార్యకర్త పార్టీ సంస్థాగత నిర్మాణానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అధ్యక్షతన సంస్థాగత వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి నాయకులు తమ పరిధిలో కనీసం 100 సభ్యత్వాలు తప్పకుండా చేయించాలన్నారు. కార్యక్రమంలో అంతం ఎల్లారెడ్డి, ఆకిటి శ్రీనివాస్, గుత్తికొండ రాంబాబు, తిరిగొట్టుల రమేష్, కొత్త శ్రీనివాస్, మట్ట పవన్‌రెడ్డి, కందాల రాజేందర్, ఉప్పు దుర్గయ్య పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌కు అభినందన

జమ్మికుంట రూరల్, నవంబర్ 13: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన పుల్లూరి స్వప్న-సదానందం, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డిని ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి బుధవారం అభినందించారు.

● శంకరపట్నం: హుజూరాబాద్ మార్కెట్ కమిటీలో శంకరపట్నం మండలం నుంచి ఎన్నికైన వారిని టీపీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గోపగాని బసవయ్య అభినందించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, డైరెక్టర్ తనకు ప్రభాకర్ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు.

● హుజూరాబాద్ రూరల్: మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన బండారి సదానందం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమకమయ్యారు. ఈ మేరకు బుధవారం మండల పద్మశాలి, రాష్ట్ర చేనేత ఐక్య వేదిక నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు సంగం సత్యనారాయణ, చేనేత ఐక్య వేదిక నాయకులు జడల చిరంజీవి, కుడికాల సాయి, ఇప్పలపల్లి చంద్రశేఖర్, కాయల సాగర్ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ చదరంగం పోటీలకు సైనిక్ స్కూల్ విద్యార్థి

చొప్పదండి, నవంబరు13 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో గురువారం నుంచి నిర్వహించనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్టేట్ మీట్‌కు మండలంలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థి రిత్విక్ ఎంపికయ్యారు. రిత్విక్‌ను మల్లీ జోన్ అధికారి అలివేలు, ప్రిన్సిపాల్ కాశహస్తి, పీడీ ఎలోశ్, పీఈటీ విక్రమ్ అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు జమ్మికుంట విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో హేమలత

జమ్మికుంట రూరల్, నవంబరు 13: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్లో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీల్లో ఆకాష్, సాయిచరణ్, మనోహర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను ఎంఈవో హేమలత, ప్రధానోపాధ్యాయుడు నల్లగొండ సదానందం, ఫిజికల్ డైరెక్టర్ ప్రేమలత అభినందించారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం

- హమాలీల కొరతతో ఇబ్బందులు
- రవాణా చార్జీల భారం రైతుపైనే..

సైదాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెన్నంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. హమాలీల కొరతతో తూకాలు ఆలస్యమవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించిన ధాన్యాన్ని కేంద్రాల నిర్వాహకులు లారీలు తెప్పించి వాటిలో లోడ్ చేసి మిల్లులకు పంపించాలి. వెన్నంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నడిచే కొనుగోలు కేంద్రాలకు లారీలు తెప్పించడం లేదు. రైతు ట్రాక్టర్ మాట్లాడుకుంటేనే ఆతని ధాన్యం తూకం వేస్తున్నారు. రవాణా చార్జీలు రైతే భరించాల్సి వస్తోంది. కొనుగోలు కేంద్రాల్లో స్థలం లేక రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరబోసుకుంటున్నారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.



వెన్నంపల్లిలో ధాన్యం తూకం వేస్తున్న హమాలీలు

నియామకం

హుజూరాబాద్‌రూరల్, నవంబరు 13: మండలంలోని కాట్రపల్లికి చెందిన జడల ఆశోకను తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషి చేసిన నాయకులకు అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యేక తరగతుల పరిశీలన

జమ్మికుంట, నవంబర్ 13: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను డీఈవో జనార్దన్‌రావు బుధవారం పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఉపాధ్యాయుడు రావికంటి రాజేంద్రకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.

'ప్రాథమిక విద్య తెలుగులోనే కొనసాగాలి'

సైదాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక విద్య తెలుగు మాధ్యమంలోనే కొనసాగాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర సహాధ్యక్షుడు నాగుల లక్ష్మిపతి అన్నారు. బుధవారం మండలంలోని వెన్నెంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదో తరగతి వరకు తెలుగు మాతృభాషలోనే బోధించాలన్నారు. కార్యక్రమంలో నరేందర్, గోపాలకృష్ణ, రమాదేవి, దీపిక, జుహార్, కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలకు ఆర్థిక సాయం

జమ్మికుంట రూరల్, నవంబరు 13: పట్టణంలోని శ్రీసత్యసాయి మానసిక దివ్యాంగుల పాఠశాలకు నేత్ర వైద్యుడు చిట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆతడి మనుమడు వివేకానంద‌రెడ్డి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. వారికి పేరెంట్స్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

రామడుగు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని న్యాయాధికారి వెంకటేష్ అన్నారు. మండలంలోని వెదిర కేజీబీవీని ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ సేవా అవగాహన సదస్సులో మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ తణుకు మహేష్, ఎస్ఓ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● గంగాధర: ప్రతి ఒక్కరు చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలని న్యాయాధికారి వెంకటేశ్ అన్నారు. గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ పేదలకు ఉచితంగా న్యాయసేవలు అందిస్తుందన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, చట్టానికి కుల, మత, లింగ బేధం లేదన్నారు. విద్యార్థులు తప్పుడు మార్గాల్లో నడవకుండా చదువు మీద శ్రద్ధపెట్టి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. బాధితులు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ సేవలను పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ మహేష్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎస్ఎస్ఐ వీవోల్ సురేష్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు నివారించవచ్చు

హుజూరాబాద్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ వాడేటప్పుడు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని తెలంగాణ వంటగ్యాస్ డీలర్ల అధికార ప్రతినిధి పీవీ మదన్‌మోహన్‌రావు అన్నారు. బుధవారం హుజూరాబాద్ మహాత్మా జ్యోతిబాపూలే ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు గ్యాస్ ప్రమాదాలు, కారణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు అజాగ్రత్తగా ఉండడం వల్లనే గ్యాస్ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆరు నెలలకు ఒకసారి ఫ్రీ డెలివరీ చెకప్ ఉంటుందని, వినియోగదారులు వినియోగించుకోవాలన్నారు. గ్యాస్ సిలిండర్ తీసుకునే సమయంలో లీక్ చెక్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాగమణి, లావణ్య, సీహెచ్ గోపాల్ రెడ్డి, దేవేందర్‌రావు, రంగారావు, భరత్, సురేష్, దామోదర్, అయ్యప్ప, సాగర్, అన్వేష్, శరత్, భరత్‌రెడ్డి, సతీశ్ పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్.. ఉమెన్ ట్రాఫికింగ్‌పై అవగాహన

హుజూరాబాద్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు సైబర్ క్రైమ్, ఉమెన్ ట్రాఫికింగ్‌పై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ కమల విద్యార్థులకు సైబర్ క్రైమ్, విమెన్ ట్రాఫికింగ్ అనే అంశాలపై విస్తృతంగా వివరించారు. మాదకద్రవ్యాల బారిన పడ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లారెడ్డి, అధ్యాపకులు రూప్‌సింగ్‌రాణి, రేణుక, స్వరూప రాణి, మంగమ్మ, పల్లవి, మహిపాల్‌రెడ్డి, ఓదెలు, శ్రీధర్, పోలీస్ రహీమ్, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ కమల

కొనుగోలు కేంద్రం సందర్శన

చొప్పదండి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెవెల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బుధవారం సందర్శించారు. ధాన్యం రకాలు, కొనుగోళ్లు, తూకం, మార్కెటింగ్ విధానంపై విద్యార్థులకు నిర్వాహకులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆనందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుస్థిర పత్తి సాగు పై అవగాహన

చొప్పదండి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): చొప్పదండి రైతు వేదికలో జమ్మికుంట కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో సుస్థిర పత్తి సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త నిఖిత పత్తి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, సుస్థిర పత్తి విభాగ ప్రాజెక్ట్ అధికారి మాధవి, వ్యవసాయ అధికారి వంశీకృష్ణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే

గంగాధర, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో కుటుంబ సమగ్ర సర్వే కొనసాగుతోంది. ఎంపీడీవో రాము, ఎంపీవో జనార్ధన్‌రెడ్డి సర్వేను బుధవారం పరిశీలించారు. గడువులోపు సర్వేను పూర్తి చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు.

● రామడుగు: మండలంలోని నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను ఎంపీడీవో రాజేశ్వరి తనిఖీ చేశారు.

బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలకు పరామర్శ

మానకొండూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ ఎస్ సుగుణాకర్ తల్లి ఎల్లవ్వ, బీఆర్ఎస్ నాయకుడు గ్రామ అధ్యక్షుడు పడకంటి వీరేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎంపీ బి వినోద్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు బుధవారం వారి కుటుంబాలను పరామర్శించారు.

అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

రామడుగు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ హైస్కూల్ విద్యార్థి శశివర్ధన్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. శశివర్ధన్‌ను పాఠశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి అభినందించారు. ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో శశివర్ధన్ పాల్గొంటాడు.